విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 09 సెప్టెంబరు 2025 8 పేజీలు

యూరియాను రైతులందరికీ

సబ్సిడీపై అందించాలి

- అక్రమ నిల్వలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి
- బ్లాక్ మార్కెట్ చేసే వారిని చట్టపరంగా శిక్షించాలి
- న్యానో యూరియాతో సంబంధం లేకుండా యూరియాను ప్రభుత్వమే సప్లై చేయాలి
- అధిక రేట్లని అరికట్టాలి
- ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూరియా కొరతను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద యూరియా కృత్రిమ కొరతను నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. గత ఏడాది రాష్ట్రంలో 39.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువును రైతులు వినియోగించారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కేవలం 32 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరిపోతాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది అన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కొరత పడుతున్నాయి అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ హయాంలో రాష్ట్రానికి ఎరువులను పూర్తిస్థాయిలో రప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మరోపక్క ప్రైవేటు ఎరువుల వ్యాపారులు వచ్చిన స్టాకును దాచి, అధిక ధరలకు మార్కెట్లో అమ్ముతున్నారు అన్నారు. అసలే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, సాగు సాయం అందక, పెరిగిన ఎరువులు, విత్తనాల ధరలతో రైతులు ఈపాటికే రాష్ట్ర వ్యాప్తంగా నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోపక్క న్యానో యూరియా కొనుగోలు చేస్తేనే, యూరియా ఇస్తామంటూ అధికారులు పేర్కొనడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో రైతులకు యూరియా అందించాలని, అక్రమ కొడతా సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని

మిగతా 2 లో ...

సమస్యల పరిష్కారంలో బాధ్యతతో వ్యవహరించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం

మిగతా 2 లో ...

వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేశారు..

2 లో..

యూరియా కొరత నివారించి రైతులను ఆదుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో యూరియా కొరత నివారించి బ్లాక్ మార్కెట్లో ఉన్న యూరియాను వెలికి తీసి రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాది రైతు ప్రభుత్వమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతే రాజని, రైతే ఈ దేశానికి వెన్నుముఖ అని అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం ప్రగల్బాలు పలికిందన్నారు. ఖరీఫ్ సిజన్ సమయం రైతులకు కలవాల్సిన ఎరువులు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియాను అందించడంలో ఘోరంగా విఫలమయ్యారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలిని బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల పరిస్థితి అతిదయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బ్లాక్ మార్కెట్లో ఉన్న యూరియాను వెలికి తీసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాలను,అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మామిడి బత్తుల అశోక్,సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఫణీంద్ర, ఎలమంద పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూరియా కొరతను నియంత్రించాలి

విశాలాంధ్ర - పామూరు రూరల్ : రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మౌలాలి మాట్లాడుతూ వ్యాపారస్తులు కొందరు యూరియా కొరతను సృష్టించి అధిక ధరలు కు విక్రయించేందుకు చూస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, రాగిపాటి సూరిబాబు, మహేష్ పాల్గొన్నారు.

కొరత లేకుండా చూడాలి

విశాలాంధ-సిఎస్‌పురం : రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్ కె వై పెద మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ ఎస్‌డి హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. మస్తాన్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాదారులు కొందరు యూరియా కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించేందుకు చూస్తున్నారన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు ఎస్ కే వై చిన్న మస్తాన్ ఎస్ రమేష్ సిపిఐ నాయకులు నారాయణ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెలుగొండ గురుకుల పాఠశాలను మంత్రి తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీలోని వెలుగొండడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సోమవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి దోల బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తుందని గుర్తు చేశారు చదువులలో రాణించి మంచి పేరు తేవాలన్నారు. పాఠశాలలోని గదులను పరిశీలించారు వంటశాలలో ఈగలు ఉన్నందున అవి లేకుండా చూసుకోవాలని వారికి హెచ్చరించారు. బాత్రూం పరిశీలించి వాటిని ఎప్పటి కప్పుడు శుభ్రపరుచు కోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల విశ్రాంతి గదులను పరిశీలించారు.

పాఠశాలకు సంబంధించి నిర్మాణ పనులను రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రితోపాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు ఎలక్షన్ బాబు మార్కాపురం జాయింట్ కలెక్టర్ వెంకట త్రివి నాగ్, ప్రిన్సిపాల్ ఎస్కే ఇబ్రహీం, లెక్చరర్లు మోహన్ రావు, పెద్దన్న శైలజ, వలి భాష, గోపాల్ పాల్గొన్నారు.

బాధ్యతతో వ్యవహరించాలి

(మొదటిపేజీ తరువాయి)

చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన వాటికి ఆడిటింగ్ పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆడిటింగ్ చేయుటలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈనెల 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. 15 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు వారు ఎక్కువగా ఆత్మహత్యలకు గురి అవుతున్నారని, ప్రజలను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్,డీఆర్వో పిడి శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

11న డిప్యూటీ సీఎం బాపట్లకు రాక

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ ఈనెల 11వ తేదీన బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్నిశాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు.మడ అడవుల అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు.మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు.ఉపముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజల అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు.భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు.అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బీచ్ వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు.స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు.పంచాయతీ శాఖ,డ్వామాశాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,ఇంచార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు,ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేశారు..

- అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో నిర్మిస్తాం
- మార్కాపురంలో మెడికల్ కాలేజ్ పనులు వైసీపీ చేసినవి 18.8 శాతం
- 80శాతం పూర్తి చేసామని చెప్పుకోవడం సిగ్గుచేటు
- 2026 - 2027 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభిస్తాం
- 'వెలుగొండ' పూర్తి కాకుండానే మోసపూరితంగా జాతికి అంకితం చేసిన జగన్
- మార్కాపురం జిల్లా, 'వెలుగొండ' ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేస్తాం
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-మార్కాపురం : నాడు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేసిందని,అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేస్తామని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా మార్కాపురం రాయవరంలో మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి మంత్రి స్వామి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఆర్భాటంగా ప్రకటించి నిర్మాణాలను గాలికొదిలేసిందని, అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకుంది. మెడిసిన్ విద్యను ప్రభుత్వం ప్రవేటు పరం చేస్తుందంటూ దీనిపై వైసీపీ ప్రజల్లో తప్పుడు ప్రచారాలు చేస్తోంది. మార్కాపురంలో మెడికల్ కాలేజ్ పనులు 18.8 శాతం మాత్రమే పూర్తయ్యాయి. కానీ 80 శాతం పూర్తి చేసే ముందు వైసిపి అబద్దాలు చెప్పుకోవడం సిగ్గుచేటు. గత వైసీపీ ప్రభుత్వం కనీసం ఒక్క భవనం కూడా పూర్తి చేయలేదు.మార్కాపురం మెడికల్ కాలేజ్ పూర్తిచేసి 2026 - 2027 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభిస్తాం. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, అరకు మెడికల్ కాలేజీలను మొదట విడతగా పూర్తి చేస్తాం. రాష్ట్రంలో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు మెడిసిన్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం కల్పించింది ఎన్టీఏ ప్రభుత్వమే. వెలుగొండ పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారు. మేము ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తాం, వెలిగొండ పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి అన్నారు.

పోలీసులపై దాడి అమానుషం

ఖండించిన రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు, కర్నూలు రోడ్ ఫ్లై ఓవర్ దగ్గర విధులు నిర్వర్తిస్తున్న పోలీసులపై జరిగిన దాడిని రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. పోలీసులపై జరిగిన దాడి అమానుషమని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం పేర్కొంది. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమై ఉన్న పోలీసులపై ఇలాంటి దాడులు సిగ్గుచేటన్నారు. పోలీస్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్. హజరత్తయ్య (సీఐ సింగరాయకొండ), రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తిరుపతి స్వామి (ఆర్ఎస్ఐ ప్రకాశం జిల్లా), కో ఆప్షన్ సభ్యులు సోమవారం ఖండించారు.

సబ్సిడీపై అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

బ్లాక్ మార్కెట్‌ను అరి కట్టాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తుందన్నారు. రైతులకు యూరియాను అందించటంలో పూర్తిస్థాయిలో విఫల మైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి,సిపిఐ నాయకులు నల్లూరి మురళి, ఎస్ డి సర్దార్, ఎం విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ముత్తన అంజయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, నూనె మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన నాగార్జున



విశాలాంధ్ర-సంతనూతలపాడు : తాడేపల్లిలో వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ మేరుగా నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. సంతనూతలపాడు నియోజకవర్గంపై పార్టీ బలోపేతంపై సమక్షించారు.

బాధ్యతగా పనిచేస్తే ప్రజా మన్ననలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి ఉద్యోగి ప్రజలకు చేరువై బాధ్యతగా పనిచేస్తే ప్రజా మన్ననలు పొందవచ్చని వైద్యాధికారులు బి.మధు శంకర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్ లు అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు పని చేసి వివిధ మండలాలకు బదిలీపై వెళ్లిన ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు సోమవారం ఆత్మీయ వీడుకోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన ఏ ఎఎన్ఎం, సూపర్వైజర్లు తమ విధులలో బాధ్యతగా పనిచేసే మంచి పేరు తీసుకువచ్చారన్నారు. అలాగే బదిలీ అయిన చోట మీ మీ గ్రామాలలో ప్రజలకు సేవలు అందించి ప్రజా మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీ అయిన వారికి పూల మాలలతో, పూల బోకేలతో, దుశ్శాలు వాళతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు, వారిలో వి సుధా, ఎం జానకి, బి పద్మాంజలి, కే ఏసుదయమ్మ, బి ఆంజ నీ లత, ఎం శారద, టి శిరీష, ఎస్ డి మీరాభి పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్ సూపర్ హిట్' ఏర్పాట్లలో 'ముత్తుముల'

విశాలాంధ్ర - గిద్దలూరు : ఈనెల 10న జరుగుతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ ఏర్పాట్లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం అనంతపురంలో మంత్రులు శాసనసభ్యులతో సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆర్థిక వనరులు లేకపోయినా ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని అన్నారు. రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించారు. 5 లక్షల మంది సభలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - గిద్దలూరు : విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ద్వారా విజ్ఞానం పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుందని మదర్ తెరిసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నంద్యాల కాశీం వలి తెలిపారు. సోమవారం ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిమంది విద్యార్థులకు ఎంఎంఎస్ఎస్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఇటీవల ప్రభుత్వం ఎం ఎం ఎస్ ఎస్ స్కాలర్షిప్ల కోసం త్వరలో పరీక్ష నిర్వహించ బోతుందని అన్నారు. 8 నుండి 10 తరగతి చదివి విద్యార్థులకు కొనేందుకు డబ్బులు ఉండవు కాబట్టి పదిమంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవి దానియల్ అంకయ్య ఇగోని వెంకటేశ్వర్లు కాసిం సామేల్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్ల గట్టు పంచాయతీలో గల నాయుడుపేట ఎస్సీ కాలనీలో వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మంది వైద్య పరీక్షలు నిర్వహించి జలుబు దగ్గు, ఒళ్ళు, నొప్పులు తదితర రుగ్మతలు ఉన్నవారికి మందులు అందజేశారు.

రైతు పోరు విజయవంతం చేయండి

వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని

విశాలాంధ్ర-పామూరు : యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైసీపీ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా మంగళవారం కనిగిరి ఆర్డిఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో అన్నదాత రైతు పోరు గోడ పత్రికను ఆవిష్కరించారు. రైతులకు సకాలంలో యూరియా అందించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఏ కష్టం రాకుండా జగన్మోహన్ రెడ్డి అండగా నిలచారన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలో అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు విద్యుత్ వినియోగదారుల గృహాలు వాణిజ్య సము దాయాలపై పలు రకాల కేసులు నమోదు చేసి రూ 267000 అపరాధ రుసుము విధించినట్లు విద్యుత్ శాఖ కనిగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్ తెలియజేశారు. మండలంలో 12 మంది అధికారులు 80 మంది సిబ్బంది 25 బృందాలుగా ఏర్పడి సర్వీసులను తనిఖీ చేసినట్లు సమావేశంలో అధికారులు వివరాలు వెల్లడించారు. అదనపు లోడు వినియోగిస్తున్న మీటర్ ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 08 సర్వీసులకు రూ.242000 అనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 9 సర్వీసులకు రూ.25000 అపరాధ రుసుము విధించామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే 9440812358, 9440812359కు సమాచారం ఇవ్వాలని సూచించారు. లేదా నేరుగా వాట్సప్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిపిఈ టి హైమావతి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వెంకటేశ్వర్లు పామూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి కృష్ణారెడ్డి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.కోటేశ్వరరావు, కే.కోటయ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు

సీపీఐ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర - కనిగిరి :

యూరియా, డిఏపి కొరతతో రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ అధ్యక్షతన స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. యూరియాతోపాటు రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని డీలర్లు, కూటమి నేతలు కృత్రిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని వారు అన్నారు. కూటమి నేతలు కేంద్రంలో మేమే రాష్ట్రంలో మేమే డబల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉందని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ప్రభుత్వానికి ముందుచూపు లేని కారణంగా రైతులకు అవసరమైన యూరియా, డిఏపి అలాగే ఇతర ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతేడాది రాష్ట్రానికి 39 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువుల అవసరం ఉండగా అందులో యూరియా 6.65 లక్షల టన్నులు ఉంది. ఈ ఏడాది సాగు విస్తీర్ణం 70 శాతమే గత్త ఏడాది కంటే తగ్గింది. దానికి తోడు అదనంగా యూరియా ఎరువులు రప్పించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మరి రైతులు ఎందుకు రోడ్డెక్కుతున్నారు. ప్రభుత్వానికి పట్టదా. గతం కంటే అదనంగా కేటాయించామని గొప్పలు చెబుతున్న కూటమి నేతలు మరి రైతులు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే ఎరువులను అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్న ఘటనలు చూస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసింపీరా, పి సుబ్బారావు, సిహెచ్ పవన్ కళ్యాణ్ యు వెలుగొండయ్య, రాము, పి శ్రీను ఆర్ అంకమ్మ, కోటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సామంతపూడి గ్రామ పంచాయతీ

దర్శి మండలం, ప్రకాశం జిల్లా

టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి నెం - 02/2025 తేది : 08.09.2025

ప్రకాశం జిల్లా దర్శి మండలం సామంతపూడి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతి చేపల చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకొనుటకుగాను 2025-26, 2026-27 మరియు 2027-28 అనగా మూడు సంవత్సరములకు టెండర్-కం-బహిరంగ వేలం తేదీ 18-09-2025న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు శ్రీయుత జిల్లా పంచాయతి అధికారి వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షంలో సామంతపూడి గ్రామ సచివాలయం వద్ద టెండర్-కం-బహిరంగ వేలం పద్ధతి ద్వారా జరపబడును.

షరతులు

1. సామంతపూడి గ్రామ సచివాలయం వద్ద అదే రోజు రూ.1000/-లు చెల్లించి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల లోపు టెండర్ ఫారం పొందవలెను.
2. పూర్తి చేసిన టెండర్ షెడ్యూలు ఫారం అదేరోజు మధ్యాహ్నం 1.00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడును.
3. సీల్డు టెండర్ కం షెడ్యూలు ఫారం తో రూ 7,87,500/-లు ఏదైన బ్యాంక్ నుండి పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, సామంతపూడి పేరు మీద డి.డి తీసి జతపరచవలెను
4. బహిరంగ వేలములో పాల్గొనేవారు దరావత్తు క్రింద రూ7,87,500/-లు ముందుగా చెల్లించి వేలములో పాల్గొనవలెను.
5. టెండరు-కం వేలములో పాల్గొనువారు రూ. 6,00,000 లకు సాల్వెన్సీ సర్టిఫికేటు సమర్పించవలెను.
6. ప్రభుత్వ మద్దతు ధర రూ.31,50,000/- రాని యెడల టెండరు కం బహిరంగ వేలము వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు పంచాయితీకి పూర్తి అధికారము కలదు.
7. టెండరులోగాని లేదా బహిరంగ వేలములోగాని ఏది హెచ్చు మొత్తము అయినచో దానిని మాత్రమే స్వీకరించబడును.
8. పాటకు చెల్లించు ధరావత్తును చివరి సంవత్సరము కిస్తీలో జమచేసుకొనబడును.
9. టెండు కం బహిరంగవేలంపాటలో వచ్చిన హెచ్చు మొత్తమును మూడు సమాన కిస్తీలుగా విభజించి ఏ సంవత్సరము కిస్తీ ఆ సంవత్సరము జూలై నెల మొదటి వారంలో చెల్లించి చెరువులో చేపపిల్లలను వేసుకొనవలెను. అట్లు చెల్లించనిచో వారి టెండరు కం బహిరంగ వేలం పాటను రద్దుచేసి తిరిగి వేలం పాటను నిర్వహించబడును.మరల జరుగు వేలం పాటలో తక్కువ మొత్తమునకు వచ్చిన ఎడల నష్టమును మొదటి పాటదారుని నుండి వసూలు చేయబడును.
10. రైతుల ప్రయోజనమునకు ఎటువంటి నష్టము కలిగించరాదు.
11. టెండరు కం బహిరంగ వేలంపాట జరిగిన 15 రోజులలో మొదటి సంవత్సరము కిస్తీ చెల్లించి పంచాయితీ వారికి స్టాంప్ మరియు రిజిస్ట్రేషన్ చట్టము ప్రకారం పంచాయితీ వారికి రిజిస్టర్ చేయవలెను.
12. ప్రకృతి వైపరీత్యముల వలనకాని మరియు ఏ ఇతర కారణముల వలనగానీ చెరువులోని చేపలకు నష్టము కలిగినచో ఆ నష్టమునకు పంచాయితీ వారికి ఎటువంటి బాధ్యత లేదు. అన్నియు పాటదారుడే భరించవలెను.
13. ప్రకృతి వైపరీత్యముల వలన నష్టము వాటిల్లినచో వేలం కాలపరిమితి పొడిగించుటకుగాని సదరు మొత్తం వేలంపాట కిస్తీ రద్దు పరుచుటగాని వీలుపడదు.
14. వేలం యొక్క కాలపరిమితి 2025-26, 2026-27 మరియు 2027-28 అనగా 3 సంవత్సరములు అనగా తేది 01-07-2025 నుండి 30-06-2028 వరకు అనగా మూడు సంవత్సరములకు మాత్రమే.
15. ప్రకృతి వైపరీత్యముల వలన జరిగిన నష్టములకు గ్రామ పంచాయితీ ఎలాంటి నష్టపరిహారం చెల్లించదు.
16. కిస్తీని పూర్తిగా పంచాయితీ షరతులమేరకు చెల్లించి పంచాయితీ కార్యదర్శి గారి లిఖితపూర్వకమైన ఉత్తర్వులు పొంది చెరువులో చేపలను పెంచుకొనవలెను.
17. పంచాయితీకి బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు.
18. హెచ్చుపాటదారు ఇన్యూరెన్సు చేయించుకొనవలెను.
19. టెండరు షరతులు మిగతా వివరములు కార్యాలయము పనిచేయువేళలో వచ్చి తెలుసుకొనవచ్చును.

సం/- ఏ.శ్రీనువాసులు
పంచాయతీ కార్యదర్శి,
సామంతపూడి గ్రామపంచాయతీ,
దర్శి మండలం ప్రకాశం జిల్లా, సెల్ :9705282132

సం/- అమరా గంగమ్మ, సర్పంచ్
సామంతపూడి గ్రామపంచాయతీ,
దర్శి మండలం ప్రకాశం జిల్లా

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 09 । సెప్టెంబరు । 2025

యూరియా కోసం బ్లాక్ మార్కెట్‌కు వెళుతున్న రైతులు

- 9న రైతుల పక్షాన వైసీపీ పోరుబాట, ధర్నా
- వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన వైసీపీ నియోజక వర్గ ఇంఛార్జ్ 'అన్నా'

విశాలాంధ్ర-మార్కాపురం : బ్లాక్ మార్కెట్‌లో ఉన్న యూరియాను నివారించి, రైతులకు తగినంత ఎరువులను సరఫరా చేయాలని వైసిపి నియోజక వర్గ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సృష్టించిన అక్రమ నిల్వలకు నిరసనగా ఈ నెల 8 వ తేది వైసిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పార్టీ క్యాడర్‌కు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రైతు పోరు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి అన్నా రాంబాబు వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం హయాంలో ఎరువుల కొరత మరో వైపు అక్కడక్కడ పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అలాగే పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎస్ కె సలీం, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, ఎమ్ పి పి లు బండి లక్ష్మీదేవి, ఎస్.సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కె వి రమణారెడ్డి, యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాయం శ్రీనివాస రెడ్డి,వైసిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మురారి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ నారు బాపన రెడ్డి పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

విశాలాంధ్ర-పొన్నలూరు : విప్పగుంట పెద్ద వెంకన్నపాలెం ఉప్పలదిన్నె రావులకొల్లు, పాఠశాలలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్లోరోసిస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి పోలోరిసిస్ సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఈ సర్వే వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పీవీ మల్లికార్జున, రవి కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సభకు తరలి రండి

విశాలాంధ్ర - గిద్దలూరు : నేడు మార్కాపురంలో జరుగుతున్న రైతు పోరు కార్యక్రమానికి భారీగా తరలిరావాలని రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి వేలం మురళీకృష్ణ కోరారు. సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎరువులు యూరియా దొరకక అవస్థలు పడుతుంటే ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఆయన విమర్శించారు.

అక్షరాస్యతతోనే జీవితాల్లో మార్పు

విశాలాంధ్ర-దొనకొండ: అక్షరాస్యతతోనే మానవ జీవితాలు మారుతాయంటూ ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాసు తెలిపారు. మండలంలోని పోలేపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అక్షరాస్యతతో కలిగే లాభాలు, నిరక్షరాస్యత వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు ప్రభుదాసు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా న్యాయం, శాంతి మరియు స్థిరత్వానికి పునాదిగా అక్షరాస్యతను పెంపొందించాలి. విద్యార్థులతో ప్లకార్డులను ప్రదర్శింప చేసి నినాదాలు చేయిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఏ.ప్రభుదాసు, ఉపాధ్యాయుడు బివి రామాంజనేయులు, పాఠశాల చైర్మన్ మురికిపూడి రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీలో బొమ్మరిల్లు అనాథ చిన్నారులకు స్కూల్ యూనిఫారం నోట్ బుక్స్ పంపిణీ తోపాటు మాంసాహారంతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సామాజిక సేవలో భాగంగా చిన్నారులకు భోజనంతోపాటు నోట్ బుక్స్ బట్టలు పంపిణీ చేశామని తెలిపారు. మానవతా సంస్థ విద్యార్థుల్లో మంచి సమాజం కోసం విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బొమ్మరిల్లులోని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని సెల్ ఫోన్‌లకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కోరారు. పదిసార్లు చదవడం కన్నా ఒకసారి రాస్తే అది కలకాలం గుర్తుండి పోతుందని కాబట్టి విద్యార్థులు చదివిన ప్రతిదాన్ని రాసుకునే అలవాటు తోపాటు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని అన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నతస్థితికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ సభ్యులు తాటిపర్తి దివ్య బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాశిం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళ అక్షరాస్యతతోనే దేశ అభివృద్ధి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రతి మహిళ అక్షరాస్యత సాధించటంతోనే దేశ అభివృద్ధికి చెందుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో డివిఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం వయోజన విద్య అభ్యున్నతపై విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యతపై వయోజనులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామ వీధులలో అంతర్జాతీయ అక్షరాస్యత పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మహిళ విద్యను అభ్యసించడం వలన అక్షరాస్యత చెంది వారి కుటుంబాలు ఎంతగానో అభివృద్ధి చెందటకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపీవో ప్రభాకర్ రెడ్డి డిడి జగన్మోహన్రావు, ఎంపీపీ బుడంగుంట విజయ జడ్పిటిసి దుంపా రమణమ్మ ఎంఈఓ డి వెంకా రెడ్డి వెలుగు ఏపిఎం టి బాబురావు అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్లు జ్యోతి సురేఖ పోతురాజు వెలుగు సీసీలు రామాంజనేయులు వి శ్రీనివాసులు చెంచు లక్ష్మి సిహెచ్ శ్రీనివాసులు ఎంఎస్ అధ్యక్షురాలు పి మేరమ్మ వివోఏలు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కొమరోలు : నేత్రదానానికి యువత ముందుకు రావాలని అల్లీనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అన్నారు. నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మొగ్రి.పిచ్చయ్య నేత్రదాన ఆవశ్యకతను వివరిస్తూ నేత్రదానం చేసి మరొకరికి కంటి చూపును ప్రసాదించాలని కోరారు.

పేదముస్లిం యువతి వివాహానికి ముస్లిం యూత్ కమిటీ సభ్యుల సహకారం

విశాలాంధ్ర - కంభం : పేద ముస్లిం యువతీ వివాహానికి అవసర మైన సామాగ్రి (జహేజ్)ని అందచేసి కంభం ముస్లిమ్స్ యూత్ కమిటీ సభ్యులు తమ ధాతృతువాన్ని చాటుకున్నారు.వివరాలికెళితే ఓ నిరుపేద ముస్లిం అమ్మాయి వివాహం నేపథ్యంలో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకొని కంభం ముస్లిమ్స్ యూత్ కమిటీ సభ్యులు తమవంతు సహకారంగా డబల్ కాట్ మంచము, బీరువా, డ్రస్సింగ్ టేబుల్‌తో పాటు కుటుం బానికి అవసమైన ఇతర సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కంబం ప్రాంతంలో పేదలకోసం తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు. అల్లాహ్ కృపతో ఈ సేవ చేయగలిగినందుకు ఆనందంగా ఉందని ముస్లిం కమిటీ పేర్కొంది.

ఫిరోజ్‌కు జనసేన నేతల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో కనిగిరి టౌన్ తెలుగు దేశం పార్టీ (టీడీపీ) అధ్యక్షుడిగా షేక్ ఫిరోజ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను జనసేన పార్టీ నేతలు అభినందించారు. జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, నున్న శ్రీనివాస్ నాయుడు, రాచపూడి వెంకటేశ్వర్లు, అంజి నాయుడు, దొరస్వామి నాయుడు, బ్రహ్మారెడ్డి, సతీష్, భాషా, వంశీ సోమవారం ఫిరోజ్‌ను స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరిలో టీడీపీ బలోపేతానికి ఫిరోజ్ నాయకత్వం కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పబ్లిక్ గ్రీవెన్స్‌కు 49 ఫిర్యాదులు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యల యొక్క ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తూ బాధితులకు త్వరిత న్యాయం అందించడం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు మండల పరిధిలో యూరియా,ఎరువుల కొరత లేకుండా చూడాలని సీపీఐ,రైతు సంఘం మండల సమితి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల సమితి కార్యదర్శి ఆధ్వర్యంలో తహశీల్దార్ కె.రవిబాబును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా కొందరు వ్యాపారులు ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ నగదు వసూలు చేస్తున్నట్లు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై ఆయన స్పందిస్తూ మండలంలోని ఏ షాపులోనైనా కృత్రిమ కొరత సృష్టిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే అధిక ధరలకు అమ్మకాలు జరిపే షాపులపై నిఘా ఉంచుతామని భరోసా ఇచ్చారు.ప్రస్తుతం సంతమాగులూరు మండలంలో యూరియా, ఎరువుల కొరత లేదని,ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులు నుంచి కమిటీ వేయాలని తమకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.త్వరలోనే అందుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మహిళా సమాఖ్య బాపట్ల జిల్లా కోకన్వీనర్ మేకల వెంకాయమ్మ,సీపీఐ మండల సమితి సహాయ కార్యదర్శి మేకల రమణయ్య,పుట్టావారిపాలెం గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మాదాల యల్లమందయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు కామ్రేడ్ చీదర్ల కొండయ్య పాల్గొన్నారు.

వేటపాలెం జడ్పీ హైస్కూల్లో ప్రతిభా పరీక్ష

విశాలాంధ్ర - వేటపాలెం : స్థానిక జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం సామాజిక శాస్త్రంలో ప్రతిభా పరీక్ష నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని ప్రారంభించగా,ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు,వి.జయంతి పరీక్షను నిర్వహించారు.మొత్తం 70 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. వీరిలో పి.మధుమిత ప్రథమ,జి.సాయిశ్రీ ద్వితీయ, కె.గౌతమి తృతీయ స్థానాలు సాధించారు.విజేతలకు బహుమతులను సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు వేణుగోపాలరావు స్పాన్సర్ చేయగా, ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కుర్రా రామారావు,హెచ్.ఎం.డి సరోజిని,ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏవి సుబ్బారావు,కె.సోమశేఖర్,పి.పోతురాజు,ఎల్.అంజమ్మ,రాంబాబు,జె.దేవబిక్షం, ఎం.బ్రహ్మానందరెడ్డి,జె.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి పట్టణం కాకానిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌ను జిల్లా మలేరియా నివారణ అధికారి రత్నమోహన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్ పరిధిలో జ్వరాల గురించి వైద్యాధికారిని డాక్టర్ హేమ మాధురిని అడిగి తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్ పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఇంటింటికి ఫీవర్ సర్వే చేయాలన్నారు.

పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంట సాగు చేయాలి

సాగు పంటలపై అధికారులతో తహసీల్దార్ సమావేశం

విశాలాంధ్ర - యద్దనపూడి : పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అధికారులతో తహసీల్దార్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు,ఎంపీడీవో మహమ్మద్ అఖిబ్ జావిద్ వ్యవసాయ శాఖ అధికారి ఎస్‌విపి కుమారి,ఎస్సై రత్నకుమారి పాల్గొన్నారు.రైతు సేవా కేంద్ర సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో సాగు చేసిన పంటలు,వాటికి అవసరమైన ఎరువులపై చర్చించారు.అలాగే యూరియా దొరకడం లేదని రైతులు ఆందోళన చెందవద్దని బాపట్ల జిల్లాలో సాగు విస్తీర్ణానికి సరిపడ యూరియా ఉందని, యద్దనపూడి మండలంలో పంటలు సాగైన గ్రామాలకు ఇండెంట్‌లు పెట్టామని రైతులు ఆందోళన చెందవద్దన్నారు.నిల్వ వచ్చిన వెంటనే ఆర్‌ఎస్‌కె సిబ్బంది మండల అగ్రికల్చర్ ఆఫీసర్‌కి తెలిపిన తర్వాత డిస్ట్రిబ్యూషన్ మొదలుపెట్టుకోవాలని,గ్రామ స్థాయిలో కూడా విఏఏ,వీఆర్వో,పిఎస్, మహిళా పోలీస్‌లతో టీమ్ ఏర్పాటు చేసుకొని ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రైతు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యను విద్యార్థులు దూరం చేసుకోవద్దు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసురావు

విశాలాంధ్ర - కర్లపాలెం : అన్నదానం ఆకలి తీరిస్తే అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుందని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసురావు అన్నారు.ప్రపంచాన్ని మార్చగలిగిన శక్తివంతమైన సాధనం విద్య అన్నారు.సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న పేద గిరిజన విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్, పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్స్ అందించారు. ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం చైతన్య పరుద్దాంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి ఆకలి తీర్చేది అసలైన విద్య అన్నారు.అలాంటి విద్యను విద్యార్థులు దూరం చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు,రాష్ట్ర గిరిజన సమైక్య ప్రతినిధి ఏకశిరీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

విశాలాంధ్ర - అద్దంకి : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రత్న కుమార్ వైద్యాధికారులకు సూచించారు.సోమవారం అద్దంకి పట్టణం గాజులపాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పీహెచ్‌సీలో రూట్ మ్యాప్ తయారు చేసుకుని జ్వరాలు ఉన్నచోట నీటి పరీక్ష నమూనాలు యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించాలన్నారు.జ్వరాల తీవ్రతను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వైద్యాధికారులు డాక్టర్ జయసింహ,డాక్టర్ శ్రీహర్ష,డాక్టర్ హరికృష్ణ,హేమ మాధురి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరులో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1993) బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూలు విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని ఏల్చూరు ఎంపీపీఎస్ హిందూ, వడ్డెర,ఎస్సీ,ఉర్దూ,రామిరెడ్డిపాలెం స్కూళ్లల్లో ఉన్న 80 మందికి పైగా ఒకటో తరగతి చదువుతున్న బాలబాలికలకు పలకలు,శుద్ధముక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి,టీచర్ వి.వి.శివరామకృష్ణ మాట్లాడుతూ తమ మిత్రులతో కలిసి ఇప్పటికే గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఈకార్యక్రమంలో బండారు అంజయ్య,చీతిరాల శ్రీనివాసరావు,టీచర్లు ఆదిలక్ష్మి,అంతోని దాస్,జూటూరి రామాంజనేయులు,పుచ్చకాయల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యూరియా నిల్వల పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవిని వారిపాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి టి.చంద్రశేఖర్ నాయుడు సందర్శించి యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రైతు సేవా కేంద్రాలలో,ఎరువుల దుకాణాల్లో ఉన్నాయన్నారు.రైతుల అవసరాల మేరకు యూరియాను సరఫరా చేయడానికి రెవెన్యూ,వ్యవసాయ శాఖల సిబ్బందితో అన్ని చర్యలు చేపడుతున్నామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. చీరాల మండల తహశీల్దార్ కె.గోపీకృష్ణ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి: జిలానీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : దళిత వాడపై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. చీరాల మండల తహసీల్దారు కార్యాలయం వద్ద నెల్లూరులో దళిత వాడపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.పాలకులు ఇప్పటికైనా ఇటువంటి దాడులను సమర్థవంతంగా అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం డీటి సుశీలదేవికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖాదర్,ఇబ్రహీం,బాజి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.14.18 లక్షల చెక్కులను 23 మంది లబ్ధిదారులకు టిడిపి నేత అనగాని శివప్రసాద్ అందజేశారు.

పేద వర్గాలు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టాభి రామారావు,డి.రవిశంకర్,గోలి రామ శేషగిరిరావు, డి.వి.ఎస్.ఆర్ శాస్త్రి, టి.సాయిబాబు,ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈనెల 26,27,28 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.బీచ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ చెప్పారు.వేడుకల నోడల్ ఆఫీసర్‌గా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి వ్యవహరిస్తారన్నారు.వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు,విధుల కేటాయింపులను వివరించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవ మండల టీడీపీ అధ్యక్షునిగా హనుమంతురావు

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ధూళిపాళ్ళ హనుమంతరావు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. చిలకలూరిపేటలోని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కార్యాలయంలో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి అధ్యక్షునిగా హనుమంతరావు పేరును ఖరారు చేశారు. గతంలో మండల తెలుగు యువత అధ్యక్షునిగా నక్క బొక్కలపాడు సర్పంచ్‌గా హనుమంతరావు పార్టీ పటిష్టత కోసం కృషి చేశారు. ప్రస్తుతం కొండేటి ఇజ్రాయిల్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

కారంచేడులో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - కారంచేడు : కారంచేడు గ్రామంలో యూరియా ఔట్రీచ్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు ఎరువులను సిఫార్సు మేరకే వాడుకోవాల్సిందిగా ఎకరాకు మూడు బస్తాలు చొప్పున వాడుకోవాల్సిందిగా తెలియజేశారు.ఇవి సమర్ధవంతంగా పనిచేయాలి అంటే పొలంలో జీవన ఎరువులు అయినటువంటి పిఎస్బి అజోస్పైరిల్లమ్,పొటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియాని వాడుకోవలసినదిగా తెలియజేశారు. అదేవిధంగా ద్రవజీవామృతంని కూడా వాడుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించ వచ్చని తెలియజేశారు. ఏవో నాగరాజు,ఎమ్మార్వో నాగరాజు,ఏడిఏ ప్రవీణ, జడ్పీఎన్ఎఫ్ వెంకటేశ్వర్లు,అప్పారావు రైతులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులో తనిఖీ

విశాలాంధ్ర - కారంచేడు : ఎరువుల పంపిణీలో అవకతవకలు లేకుండా,కృత్రిమ కొరత సృష్టించకుండా పంపిణీలు జరపాలని కారంచేడు ఎస్సై ఖాదర్ భాషా అన్నారు. సోమవారం కారంచేడు గ్రామంలోని పలు ఎరువుల పురుగుమందుల దుకాణాలను సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. పంపిణీ సమయంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.రైతులు అవసరమైన మేర మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని అనుమతులు లేకుండా నిల్వ చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రామలింగేశ్వర మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పేరాలలో ఉన్న శ్రీగంగా భ్రమరాంబ సమేత శ్రీపునుగు రామలింగేశ్వర మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న స్వామిని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ కొతరపు జనార్దన్‌రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య,కౌన్సిలర్ గోలి జగదీష్, నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ

10న అనంతపురంలో సీఎం బహిరంగ సభ

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - యద్దనపూడి : అనంతపురంలో ఈనెల 10న సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేయాలని రాప్తాడు నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గంలో చెన్నేకొత్తపల్లి మండలం, రామగిరి మండలం, కనగానపల్లి మండలం, అనంతపురం రూరల్‌లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు.ఆయా మండలాల పరిధిలో టీడీపీ మండల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠంతో చంద్రబాబు పాలనను కోరుకుని ఎన్నో అరాచకాలు, విధ్వంసం, దౌర్జన్యాలను ఎదిరించి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సవాళ్లు,ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అగ్రభాగాన నడిపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిన్నర కాలంలోనే అమలు చేశారని వివరించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాలను ఆ యొక్క విజయాలను ప్రజలకు వివరించేందుకు అనంతపురం వేదికగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం,మేధస్సుతో నవ్యాంధ్రను అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ విజయ డంకా సభ విజయవంతానికి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు

అక్రమంగా యూరియా నిల్వ ఉంచితే కఠిన చర్యలు

రైతులు ఆందోళన వద్దు

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎరువుల లభ్యత,వాడకంపై మండల అధికారుల సమావేశం జరిగింది. కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు యూరియా గురించి రైతులలో ఉండే అపోహలు తీసివేయడానికి,యూరియా పంపిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వీఏఏ,వీఆర్ఓలకి సూచనలు చేశారు. రైతులు సాగు భూమి సామర్థ్యం మేర మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని, అనవసరంగా ఎక్కువగా కొని నిల్వ ఉంచకుండా చూడాలని, ఎవరైనా అక్రమంగా యూరియా నిల్వ ఉంచితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని, మండలంలో రైతుల అవసరాల కోసం ఎరువులు అందుబాటులో ఉన్నాయని,ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని అధికారులు తెలియజేశారు.మండలంలో యూరియా కొరత రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ విషయాన్ని వివిధ మాధ్యమాల ద్వారా గుడిలలో మైక్ సెట్ ద్వారా తెలియజేయాలని,గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.మండలంలో యూరియాని రైతు సేవా కేంద్రం ద్వారా,ప్రాథమిక సహకార సంఘాల ద్వారా,వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ,పోలీసు వారి సమక్షంలో పంపిణీ చేస్తామని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు,తహశీల్దార్ బ్రహ్మయ్య, ట్రైనీ ఎస్సై పులి గోపి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు ఉన్నారు.

'నీలం' కృషితో జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం

విశాలాంధ్ర-ఒంగోలు: దళిత నేత నీలం నాగేంద్రరావు కృషితో ఎట్టకేలకు కోర్టు చిక్కుముడులు ఉన్న చింతగుంట్ల జీవన్ భార్యకు జిల్లా కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరు చేశారు. 2020 వ సంవత్సరం జనవరి 21వ తేదీన పేర్లమెట్ట లో జీవన్ అనే దళితుడిని చంపి అగ్రకుల రెడ్డి హంతకముఠ శవాన్ని మాయం చేశారు. భార్య జ్యోతి ఫిర్యాదుతో అనుమానస్పద మృతిగా ఒంగోలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. తరువాత మరలా శవం జీవన్ ఇంటి ప్రక్కన ప్రత్యక్షమైంది. అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పోలీసులు ప్రాథమిక దశలోనే శవ పంచినామాలో కూడా హంతకు ముఠా పేర్లు రాయనివ్వలేదు. ఈ విషయం దళిత నేత నీలం నాగేంద్రరావుకు బాధితుని బంధువులు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని గుర్తుపట్టటానికి కూడా ఆడవాళ్లు లేకుండా ముఖంపై యాసిడ్ పోశారు. అంతట నీలం నాగేంద్ర స్పందించి హాస్పటల్లో ఉన్న శవాన్ని పరిశీలించారు. తమ కులానికి చెందిన యువతితో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో పేర్లమెట్ట రెడ్డి హంతక ముఠా చింతగుంట్ల జీవన్‌ను చంపి ప్రమాదవశాత్తు మరణంగా చిత్రీకరించారు. చింతగుంట్ల జీవన్‌తో పరిచయం ఉన్న యువతి సాక్ష్యం ఇచ్చినా పోలీసులు పరిగణలోకి తీసుకోకుండా అప్పటి తాలూకా సిఐ లక్ష్మణ్ అప్పటి జగన్ బంధువు రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లో జీవన్ హత్య కేసు మాఫీకి తీవ్రంగా కృషి చేశాడు. బాధిత కుటుంబానికి రిలీఫ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో దళిత నేత నీలం సమక్షంలో ఉద్యోగ నియామక పత్రాన్ని జీవన్ భార్య జ్యోతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, కలెక్టరేట్ ఏవో రవికుమార్, మెజిస్ట్రేటియల్ సూపరింటెంట్ సాయి ,మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య కాకుమాను రవిలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో కారంచేడు విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - కారంచేడు : గత ఆగస్టు నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా ఎంపికల్లో కారంచేడులోని యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థి వివేక్ తేజ మూడో స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. తద నంతరం సెప్టెంబర్ 6,7 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా ద్వారక తిరుమలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ఆయన ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎన్.సామ్రాజ్యం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది,స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు వివేక్ తేజను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ మస్తాన్ ప్రత్యేకంగా కొనియాడారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా యస్ టు నీడీ స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీని చేపట్టారు.సోమవారం బాపట్ల పట్టణంలో ఉన్న ఎలిమెంటరీ స్కూలు ప్రాంగణంలోని భవిత సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు.ముందుగా మారుప్రోలువారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం అమిరిశెట్టి రమాదేవి చేతులు మీదుగా పిల్లలకు బ్యాగులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యస్ టు నీడీ సంస్థ ఫౌండర్ సురేష్‌బాబు తోట సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, ముమ్ముందు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

యూరియా అక్రమ నిల్వలు బయటకు తీయాలి

రైతులకు సబ్సిడీపై అందజేయాలి

సీపీఐ నేత అందె నాసరయ్య డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు యూరియా కృత్రిమ కొరతతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్రమంగా దాచిన నిల్వలను వెలికితీసి రైతులకు పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్‌లో ఉన్న యూరియాను నివారించాలని కోరుతూ సీపీఐ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయందో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమమే తమ ధ్యేయం అని పదేపదే ప్రకటించే ఎన్డీఏ కూటమి ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గత సంవత్సరం 39 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం నుంచి రాష్ట్రం దిగుమతి చేసుకోగా ఈ ఏడాది 32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను దిగుమతి చేసుకుందని దీంతో ఏడు లక్షలకు పైగా కొరత ఏర్పడిందని, దీనికి కారణం ఎన్డీఏ కూటమి నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు. రైతాంగ ప్రయోజనాలకు కాకుండా వ్యాపార ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లుగా ఉందని ఆయన విమర్శించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అందె నాసరయ్య హెచ్చరించారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్‌కె కాశిం మాట్లాడుతూ ఎరువుల కొరతతో ఒకవైపు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక మరోవైపు రైతాంగం తల్లడిల్లిపోతున్నారని విమర్శించారు. దిక్కులేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ వెంకటత్రివినాగ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ యూరియా కొరతను సృష్టించి చివరి నిమిషంలో అధిక ధరలు విక్రయించేందుకు కొందరు చూస్తున్నరన్నారు. అటు ప్రభుత్వాలు యూరియా కొరత లేదు పుష్కలంగా దొరుకుతుందని చెప్పుతుంటే దుకాణ దారులు మాత్రం ఇంకా రాలేదని ఖాళీ దుకాణాలు చూపుతున్నారన్నారు. దీంతో పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులు పండించిన పంటకు యూరియా సరిపడా అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో ఎన్.ఎస్.ఎస్. భాగస్వామ్యం కావాలి

ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి

విశాలాంధ్ర-ఒంగోలు : దేశ నిర్మాణం లోనూ, వికసిత్ భారత్ -2047 ఏర్పాటు లోనూ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కీలక భూమిక పోషించాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సోమవారం ఆయన రిజిస్ట్రార్ తో కలిసి పరిశీలించిన అనంతరం ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అభినందించారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యం కాపాడటంలో ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, రక్త దాన శిబిరాలు, సోషల్ అవేర్నెస్ క్యాంపులు, జాతీయ సమైక్యత దినోత్సవాల తో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించడం శుభ పరిణామమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. ప్రస్తుతం ఏ.కే.యూ పరిధిలో 58 యూనిట్లు ఉన్నాయని, మరో 60 యూనిట్లు త్వరలో అందుబాటు లోకి రానున్నాయని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ వి.సి, రిజిస్ట్రార్ లకు వివరించారు.అంతే కాకుండా ఎన్. ఎస్. ఎస్. సర్టిఫికెట్లు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి తోబాటు ఎన్.ఎస్.ఎస్. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించి తద్వారా ఉత్తమ విద్యార్థులను తయారు చేసి సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎం సుధాకర్‌తో పాటు పి శ్రీరాంశెట్టి, ఏ కొండయ్య, దొడ్డా పావని, ఆర్ నాగేశ్వరనాయక్, బి సురేష్‌లకు ఎస్టీయూ ఏపీ జిల్లా అధ్యక్షులు కె ఎర్రయ్య ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో అభినందన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను మరింత ఎక్కువ సంఖ్యలో చేర్పించేందుకు అలాగే పదో తరగతి పరీక్షల్లో 580 మార్కులకు పైగా సాధించిన పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు తాను వ్యక్తిగతంగా ప్రోత్సాహక బహుమతుల క్రింద రూ.లక్షను అందజేస్తానని ఉపాధ్యాయుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాద్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని కావున ఆ వృత్తికి వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రభుత్వం నుండి అవార్డులు అందుకోవడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, సమాజంలో ఎవరికి దక్కని గౌరవం ఒక్క ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందని అన్నారు. సభ అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులకు, నాయకులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఇమ్మడి కాశీనాథ్, అందె నాసరయ్య, పీవీ కృష్ణారావు, ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఎస్టీయూ ఏపీ నాయకులు మౌలాలి, ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి ప్రాథమిక పాఠశాలకు ఎంఈవో సందర్శన

విశాలాంధ్ర : బేస్తవారిపేట : మండలంలోని పందిళ్లపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలను ఎంఈఓలు సీవీ రమణారెడ్డి, ఎన్ మధుసూదనరెడ్డి లు సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఎంఈఓలను, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్‌ను సన్మానించారు. పిటికాయగుల్ల స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎన్ భాస్కరరావు, ప్రధానో పాధ్యాయులు అద్దంకి రాజశేఖర్, ఉపాధ్యాయులు నాగమల్లి ప్రసాదరావు, పీవీ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలని వినతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : పంట పండించే రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని స్థానిక తహసీల్దార్ కృష్ణ మోహన్ కు సీపీఐ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ వినతిపత్రం అందజేత కార్యక్రమం సీపీఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ యూరియా కొరతను సృష్టించి చివరి నిమిషంలో అధిక ధరలు విక్రయించేందుకు కొందరు చూస్తున్నరన్నారు.అటు ప్రభుత్వాలు యూరియా కొరత లేదు పుష్కలంగా దొరుకుతుంది అని చెప్తుంటే దుకాణ దారులు మాత్రం ఇంకా రాలేదని ఖాళీ దుకాణాలు చూపుతున్నారాన్నారు. దీనితో పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బంది జరుగుతుంది అన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులు పండించిన పంటకు యూరియా సరిపడా అందేలా చూడాలన్నారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టన కార్యదర్శి కాశిం,సీనియర్ నాయకులు ఆంజనేయులు,దాదా, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

విశాలాంధ్ర-ఒంగోలు: కెసిఆర్ గుప్తా జయంతి సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఏను చెట్టు వద్ద ఉన్న విడిది ఇంట్లోవాసవి క్లబ్ ఒంగోలు విజన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా పాత్రికేయులకు సన్మానం కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యంగా 40 సంవత్సరాలు వైద్య వృత్తిలో అనుభవం ఉన్నటువంటి డాక్టర్ , పాత్రికేయులు పూరిమెట్ల హనుమంతరావు, రంగా,బి.ఎస్ రాయుడులను సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఒంగోలు ప్రెసిడెంట్ పబ్బిశెట్టి రాజేష్, సెక్రెటరీ చీమకుర్తి శివప్రసాద్ ,ట్రెజరర్ ఊటుకూరి మహేష్,వైస్ గవర్నర్ గుర్రం రంగనాథ్, ఐపిసి టంగుటూరు రంగస్వామి, క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీఅమర సత్య నారాయణ, డిస్ట్రిక్ ఆఫీసర్ చలువాది సుబ్రహ్మణ్యం వాసవియన్స్ పాల్గొన్నారు.

నాటక అకాడమిలో స్టేట్ డైరెక్టర్‌గా విజయనిర్మల

విశాలాంధ్ర-టంగుటూరు : నాటక అకాడమీలో స్టేట్ డైరెక్టర్‌గా జరుగుమల్లి మాజీ ఎంపీపీ విజయనిర్మలను పదవి వరించింది. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే దామచర్ల సత్య తండ్రిగారైన పూర్ణ చంద్రాలును కలిసి వచ్చిన పదవి గురించి ముచ్చ టించుకున్నారు. అనంతరం అభినందనలు తెలిపారు.

తంగేడుమల్లిలో ఎరువులపై గ్రామసభ

విశాలాంధ్ర - సంతమాగులూరు : రైతులకు అవసరమైన మేరకు యూరియా,ఎరువులను అందుబాటులో ఉంచుతామని డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణ ప్రసాద్ తెలిపారు.సోమవారం తంగేడుమల్లి పంచాయతీ ఆఫీసులో సర్పంచ్ మర్లపాటి రంగనాథబాబు అధ్యక్షతన ఎరువులపై గ్రామసభ నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంతమాగులూరు మండలం వ్యాప్తంగా యూరియా,ఎరువుల కొరత లేదని చెప్పారు.ఈ విషయంలో ఎరువుల దుకాణాలు,రైతులు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని,దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.మరో రెండు రోజుల్లో గ్రామానికి యూరియా,డీఏపీ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి నరేష్ కుమార్,వీఆర్వో వాసు,మహిళ పోలీసు భూలక్ష్మి,గ్రామ పెద్ద మాలంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటిలోనికి దూసుకు వెళ్లిన స్కార్పియో

విశాలాంధ్ర - చెరుకుపల్లి : భట్టిప్రోలు నుండి చెరుకుపల్లి వైపు వేగంగా వస్తున్న ఏపీ 39 ఆర్ ఎఫ్ 3333 నెంబర్ గల స్కార్పియో వాహనం ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి జాతీయ రహదారి పక్కనే ఉన్న ఇంటిలోనికి దూసుకు వెళ్ళింది.ప్రమాద సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ఇబ్బంది జరగలేదు.ప్రమాదంలో వాహనంలోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో డ్రైవర్‌కు కూడా ఎలాంటి గాయాలు కాలేదు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితిపై విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇంత వరకు జరిగిన ఘటనపై ఫిర్యాదు ఏమి రాలేదని పోలీసులు తెలిపారు.

ప్రతిభ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక వైఆర్ హైస్కూల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులను అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాధికారులు బాలకోటేశ్వరరావు,వెంకటరామయ్య ప్రతిభ విద్యార్థులను ప్రోత్సహించుట అభినందనీయమని తెలిపారు.పూర్వ విద్యార్థులు ప్రతిభ ఉన్నవారికి చేయూతందించి విద్యా లక్ష్యాలను చేరుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తొండెపు సుబ్బయ్య ,చల్ల రోజా రావు,కోటా శ్రీనివాసరావు,బేతా సురేష్,అమీనా గ్రాఫిక్స్ ఉభయదుల్లా తదితరులు రూ.30,000 విలువ గల బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : 59వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు బాపట్ల మండల మహిళా సమైఖ్య భవనంలో బాపట్ల మహిళా సమైక్య ఏపీఎం సురేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.వయోజన విద్యాశాఖ బాపట్ల జిల్లా నోడల్ అధికారి బోయిడి మధుసూదనరావు మాట్లాడుతూ అక్షరాస్యత ఆవశ్యకత,చదువుకున్న వారికి సమాజంలో జీవన ప్రమాణాలు ఎలా మెరుగుపడతాయో తెలిపారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు షేక్ బాదుల్లా, ప్రసాద్,శివరాం ప్రసాద్,సిసిలు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతులు అగచాట్లు

విశాలాంధ్ర - రేపల్లె : యూరియా కోసం రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని ఇసుకపల్లి పరపతి సంఘం వద్దకు ఒక లోడ్ లారీ యూరియా రావటంతో రైతులు బారులు తీరి ఉన్నారు.440 బస్తాలు యూరియా కట్టలు రావడంతో కట్ట ఒకటికి రూ.రెండు వందల ఎనభై ముఠా కూలితో సహా చెల్లించాలని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు.దీంతో ఎలాంటి

పోలీసు బందోబస్తు మధ్య రైతుకు పంపిణీ

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రైతులు అల్లరి సృష్టించకుండా ఉండేవిధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య రైతులకు ఒక బస్తా చొప్పున అధికారులు పంపిణీ చేస్తున్నారు.పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ దగ్గరుండి రైతులకు యూరియా బస్తాలు అందే విధంగా స్వయంగా పరివేక్షిస్తున్నారు. వందలాది మంది రైతులు వ్యవసాయ పరపతి సంఘం వద్దకు ఎక్కువ మంది రావటంతో వారికోసం టెంట్లు ఏర్పాటు చేసి అందులో కుర్చీలు ఏర్పాటు చేశారు.ఒకరి తర్వాత ఒకరు యూరియా బస్తాలు తీసుకునే విధంగా అధికారులు పోలీసులు ఏర్పాటు చేశారు.దీంతో ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వద్ద పెద్ద ఎత్తున రైతులు రావడంతో కోలాహలం వాతావరణం నెలకొంది.

రైతులకు యూరియా అందజేత

జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : పంట సాగు చేసే ప్రతి ఒక రైతుకు యూరియా అందుతుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. సోమవారం నిజాంపట్నం,బావాజీపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అధ్యక్షతన నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు యూరియా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పరితపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌ల చొరవతో నిజాంపట్నం, కూచినపూడి పీఏసీఎస్ సొసైటీలకు అలాగే రైతు సేవా కేంద్రాల్లో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంటుందని చెప్పారు.మండలానికి యూరియా దఫాలుగా వస్తుందని వచ్చిన యూరియా వచ్చినట్లుగా గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది రైతులకు పంపిణీ చేస్తున్నారని, యూరియా కొరత అనేది లేదన్నారు.ఏఓ చుక్కా విజయ రాజు మండలంలో రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వ్యవసాయపరంగా మంచి సలహాలు,సూచనలను అందిస్తున్నారని

అలాగే యూరియా కొరత తలత్తకుండా రైతులకు సజావుగా యూరియా అందించేలా ఏఓ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రైతులు తమ అవసరం మేరకు యూరియాను తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ,ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు,నిజాంపట్నం పీఏసీఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు,సర్పంచులు పోలేరమ్మ,నజీర్ అహ్మద్,టీడీపీ టౌన్ అధ్యక్షులు ఖాదర్ బాబు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను ఆరోగ్య సేవలకు మాత్రమే కేటాయించాలి

ఎండివోకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు తమకు కేటాయించిన ఆరోగ్య శాఖ పనులు ,సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకే పరిమితమై ఉండేలా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు మండల అభివృద్ధి అధికారి (ఎండిఓ) రాజేష్‌బాబును సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వేటపాలెం మండల పరిధిలోని 19 సచివాలయాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ప్రధానంగా ఆరోగ్య సేవలను ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.అయితే వారిని కొన్నిసార్లు ఇతర కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతోందని, ఇది వారి ప్రాథమిక బాధ్యతలపై ప్రభావం చూపుతుందని,అందువల్ల వారు ఆరోగ్య శాఖకు సంబంధించిన పనులు,అలాగే ప్రతి నెల ఒకటో తేదీన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాత్రమే పాల్గొనేలా చూడాలి అని కోరారు.దీనిపై స్పందించిన ఎండిఓ రాజేష్‌బాబు,ఏఎన్ఎంలు ఆరోగ్య శాఖకు సంబంధించిన విధులు,సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకే పరిమితమై పనిచేయాలని స్పష్టంగా సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏపీజీఈఏ వైస్ ప్రెసిడెంట్ జె.సుధాకర్,ఏఎన్ఎంలు డి.సునీత,షేక్ కబీరా,బి.సుప్రజ, పి.అరుణ, ఎం.రాధా తదితరులు పాల్గొన్నారు.

కారంచేడులో ప్రభుత్వ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర - కారంచేడు : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన విద్యను విద్యార్థులకు అందజేస్తున్నట్లు జిల్లా అభివృద్ధి అధి కారి ఎం. చారులత తెలిపారు.సోమవారం కారంచేడు గ్రామంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. మండల విద్యా అధికారి వెంకటేశ్వర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయచంద్ర పాల్గొన్నారు.

కృష్ణా నదిలో దూకి యువకుడి గల్లంతు

విశాలాంధ్ర-కొల్లూరు : కృష్ణా నదిలో దూకి ఓ యువకుడు గల్లంతైన సంఘటన కొల్లూరు మండలపరిధిలోని పెసర్లంక అరవింద వారధి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం కథనం మేరకు మండలపరిధిలోని చింతర్లంకకు చెందిన తోడేటి హర్షవర్ధన్ (22) ఆదివారం అర్ధరాత్రి తన ఇరువురి స్నేహితులతో కలసి కృష్ణా నదిపై ఉన్న అరవింద వారధి పైకి వెళ్లాడు. అనంతరం ఓ స్నేహితుడు ద్విచక్ర వాహనంపై కొల్లూరు వెళ్లిన సమయంలో హర్షవర్ధన్ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడటానికి ప్రయత్నించడంతో పక్కనే ఉన్న స్నేహితుడు అతనిని ఆపేందుకు ప్రయత్నించాడు. వదిలించుకున్న వారధి పైనుంచి నదిలోకి దూకేశాడు. వెంటనే స్థానికులకు సమాచారం అందించిన అతని స్నేహితుడు నదిలో టార్చ్‌లైట్లు వేచి గాలించినా ప్రయోజనం లేకుండా పోయింది. సోమవారం మత్యకారులు గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం నదిలో గాలింపు చేపట్టినప్పటికీ నీటి మట్టం పెరగటంతో ప్రయత్నాలు ఫలించలేదు. దీనితో ఫైర్ సిబ్బంది నదిలో గాలింపు చేపట్టారు. కొల్లూరు తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం కోసం ఉన్నతాధికారులకు నివేధించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం అందుబాటులోకి రాకపోవడంతో జాడ లభించలేదు.